

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

నల్గొండ
యాదాద్రి
సూర్యాపేట

మంగళవారం 30 డిసెంబర్ 2025 పేజీలు 8


# జిల్లాలో యూరియాకు కొరత లేదు




## రైతులు ఆందోళన చెందవద్దు

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్గొండ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** నల్గొండ జిల్లాలో యూరియాకు ఎలాంటి కొరత లేదని ,అందువల్ల రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. సోమవారం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, వ్యవసాయ అధికారులతో రబీ సీజన్లో యూరియా పంపిణీ పై వీడియో కానారేన్స్ నిర్వహించారు. వీడియో కానారేన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి జిల్లాలో యూరియా పరిస్థితిపై అధికారులతో సమీక్షించారు. ఈ రబీ సీజన్లో నల్గొండ జిల్లాకు 74,955 మెట్రిక్ టన్నుల యూరియా అవసరాం కాగా, ఇప్పటివరకు రైతులు 35378 మెట్రిక్ టన్నుల యూరియాను కొనుగోలు చేశారని తెలిపారు. మండలాలలో ప్రస్తుతం 2730.9 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని, అంతేకాక 10,527 మెట్రిక్ టన్నుల బఫర్ స్టాకు కూడా అందుబాటులో ఉందని ,మొత్తం 13936 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని,ఇంకా అవసరమైన యూరియాను ఇండెంట్ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఎప్పటికప్పుడు జిల్లాకు పంపిస్తున్నదని కలెక్టర్ వెల్లడించారు. యూరియా సరఫరాను ఎప్పటికప్పుడు పర్యవేక్షించడం జరుగుతున్నదని, ఎవరైనా ప్రైవేటు డీలర్లు , ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, ఆగ్రో రైతు సేవా కేంద్రాలు, నిర్దేశించిన పరిమాణం కన్నా ఎక్కువ యూరియాను అమ్మినట్లయితే వారిపై కఠిన చర్యలు తీసుకోవడమే కాకుండా5 సంవత్సరాల పాటు వారి లైసెన్సులను రద్దు చేయడం జరుగుతుందని కలెక్టర్ హెచ్చరించారు. జిల్లాలో అవసరమైనంత యూరియా అందుబాటులో ఉన్నందున రైతులు యూరియాకై ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఆన్లైన్లో యాప్ ద్వారా యూరియా బుక్ చేసుకునేందుకు ఎలాంటి సమస్యలు లేవని, ఒకవేళ ఏవైనా సమస్యలు ఉంటే వాటిని పరిష్కరించేందుకు వ్యవసాయ శాఖ విస్తరణ అధికారులు, (మిగతా వార్త 2వ పేజీలో)

# ఆలేరును రెవెన్యూ డివిజన్‌గా చేయాలి

## ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



**యాదగిరిగుట్ట మేజర్ న్యూస్:** ఆలేరు నియోజకవర్గం విస్తీర్ణం పరంగా విశాలంగా ఉండడంతో పాటు, జనాభా పరంగా కూడా రాష్ట్రంలో పెద్ద నియోజకవర్గాల్లో ఒకటిగా ఉందన్నారు.గత 20సంవత్సరాలుగా ఆలేరును రెవెన్యూ డివిజన్ గా ఏర్పాటు చేయాలన్న డిమాండ్‌పై ప్రజలు, ప్రజా ప్రతినిధులు,ప్రజా సంఘాలు,అనేక ఉద్యమాలు చేసారని గుర్తు చేశారు.ప్రజల భావోద్వేగం, పరిపాలనా అవసరం దృష్ట్యా ఆలేరు నియోజకవర్గాన్ని రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలని కోరారు.. విస్తారమైన గ్రామాల పరిధి కలిగి, జనాభా అధికంగా ఉన్న రఘునాథపురం గ్రామాన్ని కొత్త మండలంగా ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.పెద్ద గ్రామాలకు దూర ప్రాంతంలో ఉన్న ఆమ్లెట్ గ్రామాలకు రేషన్ సౌకర్యం అందుబాటులో లేక ప్రజలు,వ ృద్ధులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న సందర్భంగా కొత్త రేషన్ షాపులు ఏర్పాటు చేయాలని కోరారు.లేదంటే డీలర్ ఆధ్వర్యంలో పంపిణీ కేంద్రాలు ప్రారంభించడం వంటి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఆలేరు ప్రజల చిరకాల కోరిక అయిన రెవెన్యూ డివిజన్ ఏర్పాటు జరిగితే, అది ప్రజల అభివ ృద్ధి ప్రయాణానికి పెద్ద మైలురాయిగా నిలుస్తుందన్నారు. ముఖ్యమంత్రిమంత్రులు ఈ అభ్యర్థనను సానుకూలంగా పరిగణించి తక్షణ నిర్ణయం తీసుకోవాలన్నారు.

## పట్టణ నిరాశ్రయుల వసతి కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



**నల్గొండ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** నల్గొండ ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రి ఆవరణలో ఉన్న పట్టణ నిరాశ్రయుల వసతి కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి. సోమవారం ఉదయం 5 గంటలకే జిజిహెచ్ కు చేరుకున్న కలెక్టర్.ఏలాంటి ఆశ్రయం లేని వారు నిరాశ్రయుల వసతి కేంద్రన్ని సద్వినియోగం చేసుకోవాలి. ఆసుపత్రి పరిసరాలు, క్యాజువాలిటీ తనిఖీ.ఎన్జీ కళాశాల వద్ద అవసరమైన వారి కోసం వినియోగించని దుస్తులు,చెప్పులు, బూట్ల కేంద్రం ఏర్పాటుకు చర్యలు. నిరాశ్రయులు, బిచ్చగాళ్లు, ఫుట్ పాత్ లపై పడుకునేవారు చలి తీవ్రతకు (మిగతా వార్త 4వ పేజీలో)

## వైకుంఠ ఏకాదశికి ముస్తాబైన స్వర్ణగిరి



**భువనగిరి ప్రతినిధి, మేజర్ న్యూస్:** ప్రసిద్ధ వైష్ణవ క్షేత్రం స్వర్ణవైకుంఠ ఏకాదశి వేడుకలకు అంగరంగ వైభవంగా ముస్తాబవుతున్నది. ఆలయంలోని మంటప, గోపుర, ప్రాకారాలను విద్యుత్ దీప కాంతులతో, సుగంధ భరిత పుష్పాలతో అలంకరించారు. దశావతారాలు, రామాయణ భారత భగవతాలలోని ఘట్టాలను సుందరంగా నెలకొల్పారు. అధిక సంఖ్యలో భక్తుల తాకిడిని ద ృష్టిలో పెట్టుకొని చలువ పందిళ్లు, క్యూ లైన్లు, త్రాగునీరు, తాత్కాలిక మరుగుదొడ్లు వైద్య సదుపాయాలను ఏర్పాటు చేశారు. స్వామి వారి ప్రసాదాలను పొందేందుకు వీలుగా తాత్కాలిక కౌంటర్ లను ఏర్పాటు చేశారు.

# తగ్గిన దొంగతనాలు.. పెరిగిన ఆర్థిక నేరాలు

## ఇయర్ రౌండప్:2025



(మిగతా వార్త 4వ పేజీలో)

# ప్రజా బాంధవుడు ధీరావత్ రాగ్యా నాయక్

**మిర్యాలగూడ, మేజర్ న్యూస్:** హరిజన గిరిజన బడుగు బలహీన వర్గాల ప్రజలతో నిత్యం మమేకమైన,ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పని చేసిన ప్రజాబంధువుడు మాజీ ఎమ్మెల్యే ధీరావత్ రాగ్యానాయక్ అని మిర్యాలగూడ ఎంఎల్ఏ బత్తుల లక్ష్మారెడ్డి, ఎంఎల్సీ కేతవాత్ శంకర్ నాయక్ ,మాజీ చీఫ్ విప్ దీరవత్ భారతి రాగ్యనాయక్ లు అన్నారు. దేవరకొండ మాజీ ఎమ్మెల్యే ధీరావత్ రాగ్యానాయక్ 29వ వర్ధంతిని పురస్కరించుకొని సోమవారం మిర్యాలగూడ పట్టణం సాగర్ రోడ్డులో గల దివంగత రాగ్యానాయక్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగానివాళులుఅర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ రాగ్యానాయక్ లేని లోటు గిరిజన సమాజానికి తీరలేనిదని అన్నారు.ప్రజలతో మమేకై ప్రజల ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేసే వారిని చెప్పారు.ఆయన లేని లోటును ఎవరు పూడ్చలేరను చెప్పారు. ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని కోరారు.కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు దీరవత్ స్కైలాబ్ నాయక్, బంజారా ఉద్యోగుల సంఘం తెలంగాణా



రాష్ట్ర కన్వీనర్ మాలోత్ దశరథ్ నాయక్ మాన్య నాయక్,నాగు నాయక్,రవితేజ నాయక్,శ్రీహరి నాయక్, దాస్య నాయక్, నానిక్య నాయక్,భాష్యా నాయక్,భీమ్లా నాయక్,మక్లా నాయక్,బాలాజీ నాయక్,ఠాగూర్ నాయక్,శ్రీను నాయక్,విజయ్ నాయక్, నరీ నాయక్, లక్ష్మన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో యూరియాకు కొరత లేదు

(మొదటిపేజీ తరువాయి)

వ్యవసాయ అధికారులు రైతులకు సహకరిస్తారని తెలిపారు. కౌలు రైతులు సైతం ఈ యాప్ ను వినియోగించుకోవచ్చని తెలిపారు. యూరియాకు సంబంధించి సమస్యలను పరిష్కరించేందుకు జిల్లాస్థాయిలో ఏర్పాటుచేసిన టోల్ ఫ్రీ నెంబర్ 1800425142 కు లేదా రాష్ట్రస్థాయిలోని హెల్ప్ లైన్ నెంబర్ 1800 5995779 ను సంప్రదించవచ్చని చెప్పారు. యూరియా పంపిణీ కేంద్రాల వద్ద షామియానా తో పాటు, తాగునీటిని ఏర్పాటు చేయాలని,ప్రతి అమ్మకం కేంద్రంలో కనీసం 3 కు తక్కువ కాకుండా కౌంటర్లు ఏర్పాటు చేయాలని, యూరియా అమ్మకాలను ఉదయం 6 గంటల నుండి ప్రారంభించాలని ఆమె ఆదేశించారు.జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రవణ్ జిల్లా మార్కెటింగ్ అధికారి ఛాయా దేవి,జిల్లా సహకార అధికారి పత్యా నాయక్, జిల్లా ఉద్యాన శాఖ డిడి కే .సుభాషిని తదితరులు హాజరయ్యారు.

## నమస్తే మునగాల కార్యక్రమానికి అపూర్వ స్పందన



**మునగాల,మేజర్ న్యూస్:** గ్రామపంచాయతీకి నూతనంగా ఎన్నికైన సర్పంచ్ నల్లపాటి ప్రమీల శ్రీనివాస్ గ్రామంలో సోమవారం నమస్తే మునగాల గడప గడపకు జననేత్రీ కార్యక్రమానికి గ్రామస్తుల నుండి అపూర్వ స్పందన లభించింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ గ్రామంలో నెలకొన్న అన్ని రకాల సమస్యలను పరిష్కరించేందుకు ఇంటింటికి వెళ్లి అట్టి సమస్యలు తెలుసుకుని పరిష్కార మార్గాలను చూపిందుకే ఈ కార్యక్రమాన్ని రూపొందినట్లు ఆమె తెలిపారు, ఈ కార్యక్రమాన్ని హరిజన కాలనీ నుండి ఆమె ప్రారంభించారు కార్యక్రమానికి గ్రామస్తుల నుండి రాజకీయాలకతీతంగా స్పందన రావడం తనకెంతో సంతోషంగా ఉందన్నారు, గ్రామంలోని 1,2,3,12,14వ వార్డుల్లో కార్యక్రమాన్ని నిర్వహించారు, దశలవారీగా సమస్యల పరిష్కారానికి శ్రీకారం చుట్టనున్నట్లు ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కాసర్ల వెంకట్. వార్డు సభ్యులతో పాటు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొప్పుల జైపాల్ రెడ్డి. పార్టీ సీనియర్ నాయకులు ఉప్పుల జానకి రెడ్డి మండల పార్టీ మాజీ అధ్యక్షులు నల్లపాటి శ్రీనివాస్ కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కాసర్ల కోటేశ్వరరావు ఉప్పుల యుగంధర్ రెడ్డి మైనార్టీ నాయకులు వార్డు సభ్యులు ఎండి రషీద్, గ్రామ కార్యదర్శి చంద్రశేఖర్, గ్రామ పంచాయతీ సిబ్బంది తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## మండల విద్యాధికారికి ఘన సన్మానం



**మిర్యాలగూడ, మేజర్ న్యూస్:**మిర్యాలగూడ నియోజకవర్గం దామరచర్ల మండలవిద్యాధికారి గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన కేతావత్ సైదానాయక్ ను సోమవారం తెలుగు పాఠశాల సముదాయ భాషోపాధ్యాయులు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా సీనియర్ భాషోపాధ్యాయులు రామావత్ లాలు గుడిపాటి కోటయ్య ,ధనావత్ సీతా రాములు మాట్లాడుతూ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు గా పనిచేసిన సైదానాయక్ మండల విద్యాధికారిగా బాధ్య తలు స్వీకరించడం తెలుగు కాంప్లెక్స్ ఉపాధ్యాయులకు సంతోషకరమని అన్నారు.ఈ సందర్భంగా ఎంఈఓ సైదా నాయక్ మాట్లాడుతూ తెలుగు కాంప్లెక్స్ ఉపాధ్యాయులు భాషా బోధనలో మెలకువలను విద్యార్థులకు నేర్పించి వారిని ఉన్నత పౌరులుగా తీర్చిదిద్దాలని అన్నారు ఈ కార్యక్రమంలో భాషోపాధ్యా యులు జయరాజు, జానయ్య, భగవాన్, శ్రీనివాస్, కోట నాయక్, మక్లా, రాజశేఖర్ రాము, మంగమ్మ నాగమణి, జ్యోతి, జయమ్మ, రాధ, విజయ,పద్మ, లక్ష్మీబాయి రత్నప్రభ, నరసింహ నీల్యా పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్‌ను కలిసిన సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు



**భువనగిరి ప్రతినిధి, మేజర్ న్యూస్ః** యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ వి హనుమంతరావును మరియు అడిషనల్ కలెక్టర్ భాస్కరరావును మోట కొండూరు మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడు కొండాపురం సర్పంచ్ కొప్పుల వెంకట్ రెడ్డి సోమవారం జిల్లా కలెక్టర్ ను అడిషనల్ కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాలలో త్వరలో సర్పంచుల చేత శానిటైజేషన్ తో పాటు వివిధ అభివృద్ధి కార్యక్రమాలను చేపడతామని సందర్భంగా తెలియజేశారు అదేవిధంగా సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడు వెంకట్ రెడ్డి మాట్లాడుతూ మోటకొండూరు మండలంలో సర్పంచుల సమస్యలు గానీ గ్రామాలలో ఉన్న సమస్యలను స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సహకారంతో సమస్యలను పరిష్కరిస్తానని అంతేకాకుండా నన్ను సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులుగా నియమించినందుకు బీర్ల ఐలయ్య కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు అంతేకాకుండా రాబోయే రోజుల్లో కొండాపురం గ్రామపంచాయతీని అభివృద్ధి పథంలో నడిపిస్తారని తెలిపారు

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం



**భూదాన్ పోచంపల్లి, మేజర్ న్యూస్:** భూదాన్ పోచంపల్లి మండల పరిధిలోని ధర్మారెడ్డి పల్లి గ్రామానికి చెందిన కోమిరే నర్సమ్మ మృతి చెందడంతో సోమవారము సర్పంచ్ సామ రవీందర్ రెడ్డి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి రూ.10,000 ల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కొమిరే విజయ్ ,మాజీ ఉపసర్పంచ్ సుర్వి కాటమరాజు , తాటేపల్లి బచ్చయ్య గౌడ్ ,కనక బోయిన లింగస్వామి ,సుర్వి శ్రీనివాస్ గౌడ్ ,ఎడ్ల సహదేవ్ తదితరులు ఉన్నారు.

## సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ

**చౌటుప్పల్, మేజర్ న్యూస్:** మండల పరిధి చిన్న కొండూరు గ్రామంలో మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో గ్రామానికి చెందిన షేక్ఇబ్రహీం, జాగర్తి అంజయ్య,ఘర్ష భాగ్యలక్ష్మి తూర్పునురు రాములు లకు మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను గ్రామ సర్పంచ్ తిగుళ్ల చంద్రయ్య చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ గడ్డం సత్తయ్య, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బక్క కిషన్, ప్రధాన కార్యదర్శి తిగుళ్ల బాలరాజు, ఉపాధ్యక్షుడు దొప్ప అంజయ్య , మాజీ సర్పంచ్ తిగుళ్ల పెంటయ్య వార్డు సభ్యులు దోర్నాల శ్రీనివాస్ తిగుళ్ల రాఘవేంద్ర, బక్క మల్లయ్య, భాస్కరాచారి, రామచంద్రం, శ్రీను, లింగస్వామి,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక పాఠశాలలో కళావేదిక ప్రారంభం



**పెన్ పహాడ్, మేజర్ న్యూస్ః**మండల పరిధిలో దోస పహాడ్ ప్రాథమిక పాఠశాల లో కీ.శే. కొండేటి రామంజమ్మ లింగారెడ్డి జ్ఞాపకార్థం దాత కొండేటి మంజుల జానకి రెడ్డి రెండు లక్షల రూపాయలతో నిర్మించిన కళావేదికను సర్పంచ్ వల్లం పట్ల సైదమ్మ లింగయ్య తో కలిసి కొండేటి మంజుల జానకి రామ్ రెడ్డి సోమ వారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ వల్లపట్ల సైదమ్మ మాట్లా డుతూ కొండేటి మంజుల జానకి రామ్ రెడ్డి దంపతులు రెండు లక్షల రూపా యలతో పాఠశాలలో కళావేదిక నిర్మించడం ఎంతో అభినందనీయమని విద్యా ర్థులకు కళావేదిక ఏర్పాటు చేయడంతో వారి సేవలు మరువలేని అని ఆమె అన్నారు. గ్రామములో పాఠశాల అభివృద్ధి కొరకు దాతలు సహకరించ వలసిన అవసరం ఎంతో ఉన్నదని పాఠశాల అభివృద్ధి కొరకు ప్రతి ఒక్కరు సహకరిం చాలని ఆమె అన్నారు ఈ కార్యక్రమంలో ఎం ఎన్ ఓ వస్త్రం నాయక్, మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దొంగరి యుగంధర్, మాజీ సర్పంచ్ సుధాకర్, మేకల శ్రీనివాస్, దొంగరి అశోక్, జగన్, చెన్ను ప్రభాకర్ రెడ్డి, కొండేటి వీరా ౦డ్డి ,సిద్ధారెడ్డి, ప్రధానోపాధ్యాయులు పిడంగి నరసయ్య, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యా యులు మామిడి వెంకన్న, ఉపాధ్యాయులు. వై వెంకన్న, విప్లవ కుమార్, కళ్యాణి, విజయ కుమారి, గ్రామ ప్రజలు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## గొట్టె కళావతి మరణం చాలా బాధాకరం



**హుజూర్ నగర్ టౌన్, మేజర్ న్యూస్ః**హుజూర్ నగర్ గ్రామ మాజీ సర్పంచ్ గొట్టె రామయ్య సతీమణి గొట్టే కళావతి సోమవారం తెల్లవారుజామున అకాల మరణానికి చింతిస్తూ వారి పార్థివదేహానికి పూలమాల వేస్తూ శ్రద్ధాంజలి ఘటించిన పట్టణ ప్రముఖులు మాజీ జెడ్పిటిసి గల్లా వెంకటేశ్వర్లు నాలుగోవార్డ్ మాజీ ఎంపీటీసీ చింతిరాల నాగయ్య, ఐఎన్టియుసి హుజూర్‌నగర్ మండల అధ్యక్షుడు మేళ్ళచెరువు ముక్కంటి, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు మీసాల శరత్‌బాబు, మంద వెంకటేశ్వరరావు,ముషం సత్యనారాయణ పోతుల జ్ఞానయ్య కోలా నాగేశ్వరరావు హుజూర్నగర్ మాజీ ఎంపీపీ నర్సింగ్ వెంకటే శ్వర్లు హుజూర్నగర్ మాజీ మున్సిపల్ చైర్మన్ జక్కుల వెంకయ్య ముషం సత్య నా రా యణ ములకలపల్లి సీతయ్య,కోలాశ్రీను గురువయ్య ఎండిమజీద్ పాల్గొన్నారు.

## కర్ల రాజేష్ కుటుంబానికి న్యాయం జరిగే దాకా పోరాటం కొనసాగిస్తాం

**చిలుకూరు, మేజర్ న్యూస్:** కోదాడ దళిత యువకుడు కర్ల రాజేష్ మరణానికి కారణమైన చిలుకూరు ఎస్సై, కోదాడ రూరల్ సీఐ,బాద్యులైన పోలీస్ లందరిపై ఎస్సి, ఎస్టి, అట్రాసిటీ చట్టం, హత్య యత్నం క్రింద కేసులు నమోదు చేసి కేసుపై నిర్లక్ష్యం వహించిన డిఎస్పీ, ఎస్పీ లపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎంఆర్‌పిఎస్ అధినేత మంద కృష్ణమాదిగ పిలుపు మేరకు చిలుకూరు మండల కేంద్రంలో గత 7 రోజులుగా కొనసాగుతున్న రిలే నిరహార దీక్షల సందర్భంగా ఎమ్మార్పియస్ నాయకులు మాట్లాడుతూ కర్ల రాజేష్ మరణంలో కారణమైన చిలుకూరు ఎస్సై పై ఏ చర్యలు తీసుకున్నారో అధికారికంగా సూర్యాపేట జిల్లా ఎస్పీ ప్రకటించాలి అని డిమాండ్ చేశారు.ఎస్పీ కి దళిత బిడ్డ ప్రాణాలంటే లెక్క లేకుండా ఉన్నాడని ఘటనలో భాద్యులైన పోలీస్ అధికారులందరిపై ఎస్సి ఎస్టీ అట్రాసిటి చట్టం క్రింద, హత్య యత్నం క్రింద తక్షణమే అరెస్ట్ చేయాలి అని అన్నారు.కర్ల రాజేష్ కుటుంబానికి న్యాయం జరిగే దాకా పోరాటం కొనసాగిస్తామని ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తామన్నారు.దీక్షలలో ఎంఎస్‌పి జాతీయ నాయకులు వంగూరి ఆనంద్ రావ్ మాదిగ, ఎంఎస్‌పి నల్లగొండ జిల్లా అధ్యక్షులు బకరం శ్రీనివాస్ మాదిగ,ఎంఎస్‌పి యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ,స్థానిక నేతలు ఎంఎస్‌పి రాష్ట్ర నాయకులు



వడ్డేపల్లి కోటేష్ మాదిగ, ఎంఎస్‌పి హుజూర్ నగర్ ఇంచార్జీ బచ్చలకూరి ప్రసాద్ మాదిగ,మండల అధ్యక్షులు మల్లేపంగు సూరిబాబు మాదిగ,సిద్దెల శ్రీనివాస్ మాదిగ,కందుకూరి కృష్ణ మూర్తి మాదిగ,మాతంగి మురళి మాదిగ,మేరిగ రామారావ్ మాదిగ,మల్లేపంగు అశోక్ మాదిగ,గజ్జి వీర బాబు మాదిగ,గిద్దె మనోజ్ మాదిగ,ముదిగొండ నరేష్ మాదిగ,సిద్దెల పిచ్చయ్య మాదిగ, నంది గామ సైదులు మాదిగ,ముదిగొండ గురువయ్య మాదిగ,నందిగామ మల్లయ్య మాదిగ,మందుల సత్యం మాదిగ పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే కిషోర్ ని కలిసిన రఘుపతి



మోత్కూర్,మేజర్ న్యూస్:మోత్కూరు మున్సిపాలిటీ బీఆర్ఎస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు చెడిపెల్లి రఘుపతి తన జన్మదినం సందర్భంగా తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు గాదరి కిషోర్ కుమార్ ను ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కిషోర్ కుమార్ రఘుపతి కి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కందుకూరి ప్రవీణ్, తొంట భాస్కర్, చుక్క వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## స్వామివారిని దర్శించుకున్న మాజీ మంత్రి



యాదగిరి కొండ, మేజర్ న్యూస్ః యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారిని కుటుంబ సమేతంగా దర్శించుకున్న వ్యవసాయ శాఖ మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి, వారుస్వయంభూ మూర్తులను దర్శనము చేసుకొనిఆలయంలో సువర్ణ పుష్పార్చన పూజల్లో పాల్గొన్నారు. అనంతరం వీరు మీడియాతో మాట్లాడుతూ అద్భుతమైనటువంటి ఆలయ పునర్ నిర్మాణము బీఆర్ ఎస్ ప్రభుత్వ హయాంలో కేసీఆర్కే సాధ్యమైనదని, రైతాంగంకు కష్టాలు తొలగిపోవాలని ప్రజలు సుభిక్షంగా ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.

## ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యంకు కృతజ్ఞతలు



**చౌటుప్పల్, మేజర్ న్యూస్:** సోమవారం ప్రారంభమైన శాసనమండలి సమావేశంలో ఎమ్మెల్సి నెల్లికంటి సత్యం యాదవ్ ట్రిపులర్ రోడ్డు నుండి సమంతర దూరం తీసుకోకుండా కొన్ని బడా ఫార్మ పరిశ్రమలను రక్షించడం కోసం చౌటుప్పల్, నారాయణపురం మండలాలలో 28కి.మి దూరంలో తీసుకో వడం మూలంగా సన్న, చిన్నకారు రైతులు త్రీవంగా నష్టపోతున్నారని శాసన సభలో మాట్లాడారు. శాసన మండలి దృష్టికి తీసుకెళ్లారు.ఈ సందర్బంగా ట్రిపులర్ భూనిర్వసితులు చింతల దామోదర్ రెడ్డి, పల్లె శేఖర్ రెడ్డి, బూరుగు కృష్ణ రెడ్డి,జాల వెంకటేశం, బద్దుల సుధాకర్, జాల శ్రీశైలం,బోరం ప్రకాష్ రెడ్డి, మల్లేష్, సూరకంటి వెంకట్ రెడ్డి తరుపున ఎమ్మెల్సి సత్యంకు కృతజ్ఞతలు తెలిపారు.

## యాదగిరి లక్ష్మీనరసింహుని సేవలో మాజీ హెూంమంత్రి



**యాదగిరి కొండ, మేజర్ న్యూస్ః**యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహ స్వామివారిని కుటుంబ సమేతంగా దర్శించుకున్న ఉమ్మడి రాష్ట్ర మాజీ హెూంమంత్రి దేవేందర్ గౌడ్ వీరు ఆలయంలో ప్రత్యేక పూజల లో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. వీరికి వేద మండపంలో, వేద పండితులు, వేద ఆశీర్వచనం చేసి అక్షింతలు అందజేశారు.

## ఆత్మకూర్ ఎం మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులుగా ఎర్ర సోమిరెడ్డి...



ఆత్మకూర్ (ఎం ),**మేజర్ న్యూస్:** ఆత్మకూర్ (ఎం ) మండల బిఆర్ఎస్, బిజెపి పార్టీల సర్పంచులు మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో సమావేశమై మండల ఫోరం అధ్యక్షులుగా లింగరాజు పల్లి సర్పంచ్ ఎర్ర సోమిరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా రాఘవపురం సర్పంచ్ ఎరుకల యతీశ్వర్ గౌడ్, ఉపాధ్యక్షులుగా నర్రాముల రామలింగయ్యని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సంద ర్భంగా ఎర్ర సోమిరెడ్డి మాట్లాడుతూ రాబోయే కాలంలో సర్పంచ్ల సమస్యల పరిష్కారం కై కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బీసు చందర్ గౌడ్,బిజెపి పార్టీ మండల అధ్యక్షులు గజరాజు కాశీనాథ్,మాజీ జెడ్పిటిసి ప్రతికంఠం పూర్ణచందర్ రాజు,మాజీ మండల పార్టీ అధ్యక్షులు భాషబోయిన ఉప్పలయ్య,టిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు యాస ఇంద్రారెడ్డి,కోరే బిక్షపతి,కాంబోజు భానుప్రకాష్,మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గడ్డం దశరథ గౌడ్,సర్పంచుల ఫోరం నూతన కార్యదర్శి పల్లెపహాడ్ సర్పంచ్ సుంకరి మంజుల,కోశాధికారి కప్రాయిపల్లి సర్పంచ్ కొంగరి యాదగిరి,కార్యవర్గ సభ్యులు బిసు ధనలక్ష్మి,గడ్డం ముత్తమ్మ,సంఘపాక శ్రీవాణి, కట్టెకోల శ్రీహరి,సూదగాని కళావతి మరియుఅన్ని గ్రామాల ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి



**భూదాన్ పోచంపల్లి, మేజర్ న్యూస్:** భూదాన్ పోచంపల్లి మండల పరిధిలోని గోస్ కొండ మాజీ సర్పంచ్ ఫకీరు లావణ్య దేవేందర్ రెడ్డి తండ్రి బుచ్చిరెడ్డి మృతి చెందడంతో సోమవారము మాజీ ఎమ్మెల్యే పైల శేఖర్ రెడ్డి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అదేవిధంగా మండలంలోని అలీ నగర్ లోని సీత మల్లయ్య , జూలూరులోని కొత్తపల్లి జంగయ్య , మేకల మల్లారెడ్డి. పురపాలక కేంద్రంలో బిక్షపతి,భీమనపల్లిలోని నాంపల్లి నరసింహ, కలుకూరి అరుణ ,వంకమామిడి లోని మచ్చ సురేష్ మృతుల కుటుంబాలను వారు పరామర్శించారు. వీరితోపాటు మాజీ ఎంపీపీ మాడుగుల ప్రభాకర్ రెడ్డి, మండల పార్టీ అధ్య క్షులు పాటి సుధాకర్ రెడ్డి, పిఏసిఎస్‌చైర్మన్ కందాడి భూపాల్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ పాక వెంకటేష్ యాదవ్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బాత్క లింగస్వామి యాదవ్ , పట్టణ ప్రధాన కార్యదర్శి గునిగంటి మల్లేష్ గౌడ్, సర్పంచులు సామ రవీందర్ రెడ్డి, కర్నాటి వరలక్ష్మి పాండు, మాజీ సర్పంచులు శ్రీశైలం గౌడ్, ఫకీరు సుధాకర్ రెడ్డి, యాకరినరసింహ, గుర్రం విట్టల్, ఉప సర్పంచ్ అవనిగంటి బాలరాజు, కొమురి విజయ్, మాజీ కౌన్సిలర్ గుండు మధు, బిక్షపతి,మక్బుల్, సురివి కాటంరాజు, సిద్ధ గొని లింగస్వామి, వాకిటి మాధవరెడ్డి, మన్నె శ్రీనివాస్ రెడ్డి, పాండు,శ్రీకాంత్, నోముల ఉపేందర్ రెడ్డి, నల్ల శివ కుమార్, తదితరులు ఉన్నారు.

## రోడ్డుకిరువైపులా చెట్లు తొలగింపు



**గుర్రంపోడ్, మేజర్ న్యూస్:**గుర్రంపోడ్ మండలం తానేదారుపల్లి స్టేజి నుండి గ్రామానికి వెళ్లే రోడ్డు పూర్తిగా కంపచెట్లతో నిండిపోయి ప్రయాణికులకు ఇబ్బందిగా మారిపోయింది . నూతన సర్పంచ్ కంచర్ల యాదమ్మ ( కంచర్ల ఈశ్వర్) తన సొంత ఖర్చులతో రోడ్డుకు ఇరువైపుల చెట్లను తొలగించారు. మరియు రైతు వేదిక చుట్టూ కంప చెట్లను తొలగించారు. ఊరిలో విద్యుత్ స్తంభాలకు లైట్లు వేయించారు.ఊరిలోకి వెళ్లే రోడ్డు విశాలవంతంగా మారడంతో గ్రామస్తులు, వాహనదారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచి ఈశ్వర్, ఉప సర్పంచ్ పాల్వాయి ఏడుకొండలు, వార్డ్ మెంబర్ మేడి శివగీతా ప్రశాంత్, గ్రామ శాఖ అధ్యక్షుడు మేడి కొండలు నరసింహ,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత నట్టల నివారణ మందుల పంపిణీ



**ఆలేరు,మేజర్ న్యూస్:** రాఘవాపూర్ గ్రామంలో గొర్రెలు,మేకల కోసం ఉచిత నట్టల నివారణ మందుల పంపిణీ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ పరిదే మమత సంతోష్ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మొత్తం 437 గొర్రెలు,84 మేకలకు నట్టల నివారణ మందు తాగించడం జరిగింది.నట్టల నివారణ మందుల వలన జీవాలలో రోగ నిరోధక శక్తి పెరిగి,అవి బలంగా తయారవుతాయని,దీంతో గొర్రెల కాపరులకు ఆర్థికంగా లాభాలు చేకూరుతాయని అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలేరు మండల పశు వైద్య అధికారి డా.పి.చైతన్య,ఉప సర్పంచ్ మద్దెల నరేష్,వార్డు సభ్యులు జవ్వాజి ప్రదీప్,ఎర్ర దేవేంద్ర,తుంగ సుస్మిత,మాజీ సర్పంచ్ బక్క రాములు,పరిదే సంతోష్,ఎర్ర మహేందర్,బండ రాజా బాబు,పరిదే శ్రీకాంత్,కల్లెపల్లి రాజు,గొర్రెలకాపరులు బాలయ్య,బీరయ్య,మల్లయ్య, రాజాలు,సిబ్బంది వారలక్ష్మి,మహేష్ పాల్గొన్నారు.

# తగ్గిన దొంగతనాలు..పెరిగిన ఆర్థిక నేరాలు

## ఇయర్ రౌండప్..2025

**డీజీపీ కార్యాలయానికి పోలీస్ అధికారులు అటాచ్**

**ఏసీబీ ట్రాప్ లో డీఎస్పీ, సీఐ, ఎస్ఐ, కానిస్టేబుళ్లు**

**కోదాడ లో కర్ల రాజేష్ లాకప్ డెత్ తో రూరల్ సి ఐ సస్పెండ్, ఎస్ ఐ అటాచ్**

**మత్తులో గ్యాంగ్ లు గా ఏర్పడి తన్నుకుంటున్న యువకులు**

**గంజాయి మత్తులో తూలుతున్న యువత**

**పోలీస్ ప్రజా భరోసాతో ప్రజలకు చేరువైన పోలీస్ సేవలు**

**మేజర్ న్యూస్ ప్రతినిధి, సూర్యాపేటః**

జిల్లాలో గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది నేరాలు. .దొంగతనాలు కాస్త తగ్గుముఖం పట్టాయి. కానీ ఆర్థిక నేరాలు మాత్రం పెరిగిపోయాయి. రెండు రోజుల క్రితం జిల్లా ఎస్పీ నరసింహ విడుదల చేసిన వార్షిక నేర నివేదికే దీనిని రుజువు చేస్తోంది. జిల్లాలో 26 పోలీస్ స్టేషన్ లు ఉండగా ఇద్దరు డిఎస్పీలు, ఎనిమిది మంది సీఐలు , 50మందికి పైగా ఎస్ ఐ లు 1500 మంది పోలీస్ సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారు. జిల్లాలోని సూర్యాపేట, కోదాడ, హుజూర్నగర్, నేరేడుచర్ల, తిరుమలగిరి ప్రాంతాలలో గ్యాంగ్ వార్ లు పెరిగిపోయాయి,. కొన్ని చోట్ల మద్యం మరికొన్ని చోట్ల గంజాయి మత్తులో తులుతూ గ్యాంగ్ లుగా ఏర్పడి తన్నుకుంటున్నారు. అంతే కాకుండా ఏకంగా అడ్డుగా వచ్చిన పోలీసులు, ప్రజలపై సైతం దాడులకు దిగిన ఘటనలు లేకపోలేదు. 2025లో జిల్లాలోని నూతనకల్ మండలం మిర్యాల గ్రామంలో గ్రామ మాజీ సర్పంచ్, కాంగ్రెస్ నేత మెంచు చక్రయ హత్య వెనుక పోలీసుల హస్తం ఉందంటూ నూతనకల్ మండల కేంద్రం లో రహదారిపై గ్రామస్తులు పెద్ద ఎత్తున ధర్నా చేపట్టారు. అప్పట్లో రాష్ట్ర ఐజి గ్రామాన్ని సందర్శించి అక్కడ శాంతిభద్రతలకు విఘతం కలగకుండా అదుపులో క్తిసుకువచ్చారు. గ్రామస్తులు హత్యకు కారణమైన డిఎస్పి రవి ,సిఐ శీను నాయక్ లను సస్పెండ్ చేసి సర్వీస్ నుంచి రిమూవ్ చేయాలనీ డిమాండ్ చేశారు. దీంతో వారిని డిజిపీ కార్యాలయానికి అటాచ్ చేశారు. ఇటీవల లింగంపల్లి గ్రామంలో ఎన్నికల వేళ జరిగిన హత్య కూడా సంచలనంగా మారింది. మృతుడి కుటుంబాన్ని బి ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గ్రామానికి చేరుకొని పరామర్శించారు. అలాగే కోదాడలో లాకప్ డేత్ కు కారణమైన డి ఎస్పీ, సి ఐ, ఎస్ ఐ లను సస్పెండ్ చేయాలని కుల సంఘాలు ధర్నాకు దిగాయి. దీంతో పోలీస్ ఉన్నతధికారులు ఒక్క కోదాడ రూరల్ సి ఐ ని మాత్రమే సస్పెండ్ చేసి డిఎస్పీ, ఎస్ ఐలను కాపాడడం వెనుక ఎమ్మెల్యే, ఎస్పీ హస్తం ఉందంటూ ఏకంగా జాతీయ ఎమ్మార్పిఎస్ చీఫ్ మంద కృష్ణ మాదిగ ఆరోపించారు. ఈయన చేసిన ఆరోపణలు జిల్లలో చర్చనీయంషంగా మారింది. జిల్లాలో దొంగతనాలు తగ్గుముఖం పట్టినప్పటికి ఆర్థిక నేరాలు పెరిగిపోయాయి.

**పాత నేరస్తులపై నిఘా..**

నేరాలు నిరోధించడం నేరగాళ్లను పట్టుకునేందుకు సరికొత్త యాప్లతో, ప్రజా పోలీస్ భరోసా ద్వారా శాఖ మరింత వేగవంతం ముందుకు సాగుతుంది. నేరాల నియంత్రణకు పోలీస్ అధికారులు శాంతిభద్రత ల కోసం నిరంతరం శ్రమిస్తున్నారు. ఎవరైనా డైల్ 100 కాల్ చేస్తే నిర్ణీత సమయంలో ఘటన స్థలానికి చేరుకొని ప్రజలకు అందుబాటులో ఉంటున్నారు. పోలీస్ సిబ్బంది గల్లి గల్లి తిరుగుతూ నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. ఏదైనా సమస్య ఉందంటే నిమిషాల వ్యవధిలో ఘటన స్థలానికి చేరుకొని పరిష్కారానికి కృషి చేస్తున్నారు. రౌడీషీటర్స్ పాత నేరస్తులపై నిరంతరం నిఘా పెంచారు.

**జ్యువెలరీ షాప్ లో భారీ చోరీ ..**



జూలై 21న జిల్లా కేంద్రంలోని శ్రీ సాయి సంతోష్ జువెలరీ షాప్ లో జరిగిన దొంగతనం రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఈ షాపులో మొత్తం 2.5 కిలోల బంగారతోపాటు రూ 18 లక్షల నగదు ఎత్తుకెళ్లారు . బంగారం షాప్ వెనుక వైపు నుంచి బాత్రూంలో నుంచి గ్యాస్ కట్టర్ తో కన్నం వేసి దొంగలు చోరి చేశారు. అప్పట్లో ఈ కేసు పోలీసులకు సవాల్ గా మారింది. దొంగలు పట్టుకునేందుకు ఎస్పీ నరసింహ 5 టీంలు ఏర్పాటు చేసి గాలింపు చర్యలు చేపట్టారు. అయినా దొంగలను పట్టుకునేందుకు నెల పట్టింది. కొంతమేర బంగారం రికవరీ చేశారు .

**అప్రతిష్ట పాలైన పోలీస్ శాఖ..**

ఏప్రిల్ 2న సూర్యాపేట డిఎస్పీగా పార్థసారథి గత ఏడాది డిసెంబర్లో సూర్యాపేట పట్టణ వీర రాఘవులు విధుల్లో చేరిన తక్కువకాలనికి ఏసీబీ అధికారులకు చిక్కారు. జిల్లాలో మెడికల్ మాఫియా రెచ్చిపోవడంతో హైదరాబాద్ నుంచి తెలంగాణ మెడికల్ కౌన్సిల్ బృందం పలు ఆసుపత్రులు తనిఖీ చేసి అర్హతలు లేకుండా నిర్వహిస్తున్న ప్రైవేట్ ఆసుపత్రులను ,స్కానింగ్ సెంటర్ లను గుర్తించి సీజ్ చేశారు. డాక్టర్లపై డిఎస్పి, సీఐ కేసు నమోదు చేశారు. ఓ కేసులో నిందితుడిని అరెస్ట్ చేయకుండా ఉండాలంటే నగదు డిమాండ్ చేయడంతో నల్గొండ ఏసీబీ అధికారులు పక్కా ఆధారాలతో మే 12 న డిఎస్పి, సీఐలను పట్టుకున్నారు. అదేవిధంగా జనవరిలో తిరుమలగిరి ఎస్సై సురేష్ మూడు లక్షలు డిమాండ్ చేసి ఎస్ఐతో పాటు కానిస్టేబుల్ నాగరాజు ఏసీబి అధికారులకు పట్టుబడ్డారు.

**ఉల్లంఘనలు**

| సంవత్సరం. | కేసు లు |
|---|---|
| 2024. | 2,33,289 |
| 2025. | 2,66,697 |

**డ్రాంకెన్ డ్రైవ్ కేసులు**

| | |
|---|---|
| 2024. | 12754 |
| 2025. | 12440 |

ఈ ఏడాది లో జరిగిన నేరాలు

| | |
|---|---|
| హత్యలు. | 18 |
| లైంగిక దాడులు. | 45 |
| చోరీలు. | 05 |
| సైబర్. | 207 |
| రోడ్డు ప్రమాదాలు. | 563 |
| ప్రమాదాల మృతులు | 204 |
| గృహ హింస | 338 |




# పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన డి.ఎస్.పి

**నూతనకల్,మేజర్ న్యూస్ః**



సూర్యాపేట సబ్ డివిజన్ డిఎస్పి ప్రసన్నకుమార్ మండలం పోలీస్ స్టేషన్ ను సోమవారం తనిఖీ చేశారు.ఈ సందరరేగా స్టేషన్ ప్రాంగణంలో మొక్కలు నాటారు. పరికరాలు పరిశీలించి సిబ్బందితో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం స్టేషన్ రికార్డ్స్,పరిసరాలు పరిశీలించి తనిఖీ చేసి పోలీస్ స్టేషన్ మ్యాప్ ను, గ్రామాల హద్దులను,కేసు ఫైల్స్ ను,కోర్టు సంబంధిత వ్యవహారాలు, రిసెప్షన్,కేసుల్లో సీజ్ చేసిన వాహనాలను పరిశీలించారు. ఎనోర్స్మెంట్ గురించి సమీక్షించారు.స్టేషన్ పరిధిలోని గ్రామాలు,కాలనీలు,పట్టణాల్లో పెట్రోలింగ్,తనిఖీలు నిరంతరంగా చేయాలని ఆదేశించారు. పెండింగ్ ఉండకుండా ప్రణాళిక ప్రకారం పని చేయాలని ఆదేశిం చారు. ప్రజా పిర్యాదులకు ప్రాధాన్యం ఇవ్వాలని,మహిళా కేసుల్లో ప్రణాళిక ప్రకారం పని చేయాలని, ప్రతి విషయంను రికార్డ్ లో నమోదు పరచాలని,పోలీస్ స్టేషన్ కు వచ్చే వారిని మర్యాద పూర్వకముగా చూసి,వారి సమస్యలను పరిష్కరించాలని సిబ్బందికి సూచించారు.పోలీస్ స్టేషన్ పరిధిలో తనిఖీలు క్షుణ?ంగా చేయాలి.కొత్త వ్యక్తుల కదలికలపై ఎప్పటికప్పుడు నిఘా ఉంచాలన్నారు.సామాజిక అంశాలు దొంగతనాలు,రోడ్డు ప్రమాదాల నివారణ, సైబర్ మోసాల నివారణ,బాలకార్మిక వ్యవస్థ,సిసి కెమెరాల ఏర్పాటు మొదలగు అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్సై నాగరాజు,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పట్టణ నిరాశ్రయుల వసతి కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

(మొదటిపేజీ తరువాయి)



ఇబ్బందులు పడకుండా ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో ఉన్న నిరాశ్రయుల వసతి కేంద్రాన్ని ఉపయోగించు కోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కోరారు.సోమవారం ఉదయం 5 గంటలకే ఆమె నల్గొండ ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో ఉన్న పట్టణ నిరాశ్రయుల వసతి కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి నిరాశ్రయులకు ఏర్పాటు చేసిన వసతి , డార్మెటరీలు,మంచాలు, దుప్పట్లు తదితర సౌకర్యాలను పరిశీలించారు. అంతేకాక నిరాశ్రయుల వసతి కేంద్రంలో ఉన్న వారితో మాట్లాడి సౌకర్యాల పై ఆరా తీశారు. నల్గొండ పట్టణంలో అనేకమంది నిరాశ్రయులు, బిచ్చగాళ్లు, ఫుట్ పాత్ పై పడుకునేవారు ఉన్నారని, ప్రస్తుతం చలికాలం కారణంగా చలి తీవ్రతను దృష్టిలో ఉంచుకొని వీరందరూ నిరాశ్రయుల వసతి కేంద్రాన్ని వినియోగించుకునేలా అవగాహన కల్పించాలని, ఇందుకు గాను అక్కడక్కడ ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని నల్గొండ ఆర్డిఓ వై. అశోక్ రెడ్డి ని, మున్సిపల్ కమిషనర్ ఆదేశించారు. గడిచిన రెండు, మూడేళ్ల నుండి నల్గొండ ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో నిరాశ్రయుల వసతి గృహన్ని నిర్వహించడం జరుగుతున్నదని, దీన్ని వినియోగించుకునాలనుక ంనేవారు ఆధార్ కార్డు,చిరునామా ,ఫోన్ నంబర్ సమర్పిస్తే చేయాలన్నారు. ప్రస్తుతం నిరాశ్రయుల వసతి కేంద్రంలో 17 మంది ఉన్నారని, 60 మందికి వసతి కల్పించేందుకు ఇక్కడ అవకాశం ఉందని, మహిళలు, పురుషులకు వేరువేరుగా డార్మెటరీలతో పాటు, టాయిలెట్ సౌకర్యం ఉన్నాయని తెలిపారు. ఎలాంటి ఆధారం లేని వారు, ఆశ్రయం లేనివారు, వివిధ కారణాలవల్ల ఇంటి నుండి బయటకు వచ్చిన నిరాశ్రయులు ఈ నిరాశ్రయుల వసతి కేంద్రంలో ఉండవచ్చని, జిల్లా ప్రధాన ఆస్పత్రిలో ఉన్న నిరాశ్రయుల వసతి కేంద్రం పూర్తి భద్రతతో ఉందని తెలిపారు. రోడ్డు ప్రమాదాలలో గాయపడి ఆసుపత్రిలో చికిత్సకు వచ్చిన వారి సహాయకులు, అత్యవసర చికిత్సల కు వచ్చిన వారి సహాయకులు ఈ నిరాశ్రయుల వసతి కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. నిరాశ్రయుల వసతి గృహంలో ఉన్న వారికి వివిధ ఎన్జీవోలు భోజన సదుపాయాలు కల్పిస్తున్నాయని తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పట్టణంలో ఫుట్ పాత్ లపై, జంక్షన్ ల వద్ద, రాత్రిపూట నిద్రించే వారిని గుర్తించి సర్వే నిర్వహించి అందరిని వసతి కేంద్రానికి తీసుకువచ్చేలా చూడాలని అధికారులను ఆదేశించారు.నిరాశ్రయుల వసతి గృహంలో ఉండే వారు ఎవరైనా జ్వరము, ఇతర వ్యాధులతో బాధపడుతున్నట్లయితే వైద్య చికిత్స అందించాలని జి జి హెచ్ డిప్యూటీ ఆర్ ఎం ఓ డాక్టర్ నగేష్ ను ఆదేశించారు. డాక్టర్లు వారానికి ఒకసారి వసతి కేంద్రాన్ని సందర్శించి వైద్య పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. ఆస్పత్రి ఆవరణలో నిరాశ్రయుల వసతి గృహానికి సంబంధించి ఫ్లెక్సీ, బోర్డ్ ఏర్పాటు చేసి అందరూ వినియోగించుక ంనేలా పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహించాలన్నారు. నిరాశ్రయుల వసతి గృహంలో ఎవరైనా సీనియర్ సిటిజన్లు ఉన్నట్లయితే వారిని గుర్తించి వారికి పెన్షన్ తో పాటు, ఇతర సౌకర్యాలు కల్పించేలా చూడాలన్నారు. అర్హత ఉన్న వారికి ఇందిరమ్మ ఇంటిని ఇచ్చేందుకు గుర్తించాలని చెప్పారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆసుపత్రి ఆవరణలో ఉన్న యేసు అనే కుష్టి రోగితో మాట్లాదగా తనకు బ్యాటరీ ఆపరేటెడ్ వెహికల్ కావాలని కోరగా మంజూరు చేశారు. ఆస్పత్రి ఆవరణలో ఉన్న చెత్త,మూళ్ళ పొదలు తొలగించాలని, ఓపెన్ మాన్యువల్స్ వెంటనే మూసివేయాలని, వారం రోజుల్లో పరిసరాలన్నీ శుభ్రంగా ఉంచాలని ఆసుపత్రి వర్గాలను ఆదేశించారు .ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ క్యాజువాలిటీ తో పాటు, ఆసుపత్రికి క్యాంటీన్ ,నిర్మాణంలో ఉన్న పీజీ హాస్టల్ ను పరిశీలించారు. ఆస్పత్రి ఆవరణలో ఉన్న సీసీ కెమెరాలు అన్ని పనిచేసేలా చర్యలు తీసుకోవాలని, స్టోర్ రూమ్ కు ఉపయోగిస్తున్న గదులు సద్వినియోగం చేసుకోవాలని,మున్సిపల్ వాహనాల ద్వారా ఎప్పటికప్పుడు చెత్తను తొలగించాలని ఆదేశించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఎన్జీ కళాశాల వద్ద ఉన్న వీధి వ్యాపారుల షెలెటర్లలో రెండింటిలో ర్యాకులు ఏర్పాటు చేసి వినియోగించని దుస్తులు, చెప్పులు,బూట్ల వంటివి అవసరమైన వారు వినియోగించుకునేందుకు ఒక కేంద్రం ఏర్పాటు చేయాలని ఆర్డీవో తో పాటు, మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. ఎవరైనా వినియోగించని దుస్తులు అలాగే దాతల ద్వారా సమర్పించే దుస్తులను ఏర్పాటు చేయాలని, అవి అవసరం ఉన్నవారు తీసుకునే విధంగా వారి ఫోన్ నెంబర్, ఆధార్ ఆధారంగా వారికి ఇచ్చే విధంగా చూడాలని చెప్పారు.ఆర్డీవో వై. అశోక్ రెడ్డి తో పాటు , మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్, జిజిహెచ్ డిప్యూటీ ఆర్ ఎం ఓ డాక్టర్ నగేష్, తహసిల్దార్ పరశురాం, తదితరులు ఉన్నారు.

# కోదాడలో జిల్లా స్థాయి గణిత టాలెంట్ టెస్ట్

## రాష్ట్రస్థాయికి ఎంపికైన పలువురు విద్యార్థులు

**కోదాడ, మేజర్ న్యూస్:** పీఎం శ్రీ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో దశరథ ఫౌండేషన్ వారి సౌజన్యంతో సోమవారం జిల్లా స్థాయి గణిత టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ఈ సందరరేగా నిర్వాహకులు మాట్లాడుతూ టాలెంట్ టెస్టులు ద్వారా విద్యార్థుల గణిత సామర్థ్యాలు మెరుగుపడతాయని తెలిపారు. ఇటీవల డివిజన్ స్థాయిలో నిర్వహించిన పోటీలలో ప్రతిభ కన పరిచిన విద్యార్థు లకు జిల్లా స్థాయిలో నిర్వహించామని జిల్లా స్థాయిలో జరిగిన పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు రాష్ట్ర స్థాయికి ఎంపిక అయ్యారని తెలిపారు. రాష్ట్రస్థాయికి ఎంపికైన వారుజిల్లా పరిషత్ నల్లబండగూడెం నుండి ఇంగ్లీష్ మీడియం లో ప్రథమ స్థానంలోఎం. శ్రావ్య, ఏ .ఉష , బి ఎం టి బి పాఠశాల చిలుకూరు నుండి బి. పవన్ , ఎం. లిఖిత టీజీ మోడల్ స్కూల్ మునగాల, కే నరేష్ కుమార్ టి జి ఎస్ హుజూర్నగర్, తెలుగు మీడియంలో ఎం హరీష్ జడ్.పి.హెచ్.ఎస్ పాలారం, టి ఈశ్వర్ జడ్.పి.హెచ్.ఎస్ పాలారం ప్రథమ స్థానం, ఎస్. రాజేష జస్ట్ పి హెచ్ ఎస్ నారాయణగూడెం ద్వితీయ స్థానం లో ప్రతిభ కనబరిచినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఎంఎఫ్



రాష్ట్రస్థాయి ఉపాధ్యక్షులు జి వెంకటేశ్వర్లు, సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ఈదుల కోటేశ్వరరావు, జిల్లా ఉపాధ్యక్షులు మండవ ఉపేందర్, కోదాడ మండల టిఎంఎఫ్ అధ్యక్షులు సిహెచ్ రమేష్, పాండురంగ చారి, వేణు కుమార్, కాజా మియా, ప్రసన్న, పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు డి. మార్కండేయ గణిత శాస్త్ర ఉపాధ్యాయులు నరేష్, నరసింహారావు , పని కుమారు మోతిలాలు ,శ్రీనివాసరావు, మండలాల ఎంఈఓ లు పాల్గొన్నారు.

# ముగిసిన ఎన్.ఎస్.ఎస్ శీతాకాల ప్రత్యేక శిబిరం

**మునగాల,మేజర్ న్యూస్ :** కె. ఆర్. ఆర్. ప్రభుత్వ జూనియర్ కళాశాల కోదాడ లోని ఎన్.ఎస్.ఎస్ విభాగం ఆధ్వర్యంలో మునగాల మండలం నరసింహాపురం గ్రామంలో శీతాకాలపు ప్రత్యేక శిబిరం సోమవారం ముగిసింది. వారం రోజులుగా ఎన్.ఎస్.ఎస్. యూనిట్ ప్రోగ్రాం అధికారి వేముల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం ముగింపు కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ వేమూరి సత్యనారాయణ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా కోదాడ డి.ఎస్.పి. ఆర్. శ్రీనివాసరెడ్డి హాజరై ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్స్ను ఉద్దేశించి మాట్లాడారు. యువత చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా చదువుతోపాటు పల్లెలను దత్తత తీసుకొని జాతీయ సేవా పథకం ద్వారా గ్రామాలలో సేవా కార్యక్రమాలు, అభివృద్ధి సర్వేలు, శ్రమదానం, చైతన్య కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. గత వారం రోజులుగా గ్రామంలో చేసిన సేవా కార్యక్రమాలను ఆయన అభినందించారు. ఈ శిబిరాల ద్వారా విద్యార్థులకు క్రమశిక్షణ, నాయకత్వపు లక్షణాలు, సమాజ రక్షకులుగా తయారవుతారని, చదువుతూనే ఉత్తమ పౌరులుగా ఈ శిబిరాల ద్వారా తయారు కావచ్చు అన్నారు. గంజాయి లాంటి మత్తు పదార్థాలకు అలవాటు కాకుండా, సెలోఫోన్ కి బానిసలు కాకుండా, విద్యార్థులు హెయిర్ స్టైల్ ని కూడా పద్ధతిగా ఉంచ




కోవాలని, విద్యార్థులు సమయపాలన పాటించాలని, అసాంఘిక కార్యకలాపాలకు విద్యార్థులు దూరంగా ఉండాలని ఆయన అన్నారు. ఈ సందరరేగా ఆయన విద్యార్థులకు సర్టిఫికెట్స్ ప్రధానం చేశారు. ఎన్ఎస్ఎస్ పరేడ్లో ప్రథమ బహుమతి పొందిన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో రణబోతు పిచ్చిరెడ్డి, గ్రామ ఉపసర్పంచ్ రెడ్డెబోయిన ప్రశాంత్, నీలా సత్యనారాయణ. పంచాయతీ కార్యదర్శ వెంకటేశ్వర్లు .ఎన్.ఎస్.ఎస్. సేవకులు, గ్రామ పంచాయతీ పాలక వర్గ సభ్యులు. షేక్ అజీజ్ మియా . అశ్విని . నరేష్. కామేశ్వరి. బిక్షం . గ్రామ యువకులు,పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## వేముల వీరేశం చిత్రపటానికి పాలాభిషేకం



**నార్కట్ పల్లి, మేజర్ న్యూస్ :** లారీ ఓనర్లపై కేంద్ర ప్రభుత్వం తీసుకున్న కొత్త నిర?యం తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తుందని అసెంబ్లీలో మాట్లాడిన నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం చిత్రపటానికి నార్కట్ పల్లి ది లారీ ఓనర్స్ అసోసియేషన్ ప్రాంగణంలో అధ్యక్షుడు సోమ యుగేందర్ రెడ్డి పాలభిషేకం చేశారు. ఈ సందరరేగా అసోసియేషన్ అధ్యక్షుడు సోమ యుగేందర్ రెడ్డి మాట్లాడుతూ.. గతంలో 15 సంవత్సరాలు నిండిన లారీలకు రూ.1000 ఫిట్నెస్ రెన్యువల్ చేసేవారు. ఒకేసారి సుమారుగా 30 వేల వరకు పెంచడంతో లారీ ఓనర్లు తీవ్ర నష్టాల పాలవుతున్నారని, ఈ విషయంపై ప్రభుత్వం ఆలోచించి గతంలో లాగే 1000 రూపాయలతో ఫిట్నెస్ రెన్యువల్ చేయాలని మా సమస్యలపై నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం ఈరోజు తెలంగాణ శాసనసభలో ప్రభుత్వాన్ని కోరా అని అన్నారు. దాంతో లారీ ఓనర్ల సమస్యల అసెంబ్లీలో మాట్లాడిన.. ఎమ్మెల్యే వేముల వీరేశం కు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలుపుతున్నామని ఆయన మీడియా సమావేశంలో తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ పోలా గోని నరేష్, కోశాధికారి పైల్ల నర్సిరెడ్డి, లారీ ఓనర్స్ వెంకట్ రెడ్డి, జానకి రాములు, ప్రభాకర్ రెడ్డి, రాములు, అంజయ్య, మల్లయ్య, రవీందర్ రెడ్డి, సైదులు, దుర్గయ్య, నరసింహ, పాల్గొన్నారు.

## క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం



**చండూరు, మేజర్ న్యూస్:** మున్సిపాలిటీ పరిధిలో డాన్ బోస్కో కళాశాలలో సోమవారం రోజు నిర్వహించిన.మెయిన్స్ ప్లేయర్ టీం ఆధ్వర్యంలో సర్కిల్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మొదటి బహుమతి దాత ఇడికుడ. సర్పంచ్ రమాదేవి శ్రవణ్ కుమార్ రెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసి క్రీడా పోటీలను ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసి వారు మాట్లాడుతూ యువత క్రీడల్లో పాల్గొని క్రీడలు శారీరక ఎదుగుదలకు. మానసిక దృఢత్వానికి క్రీడలు ఎంతో ఉత్తేజానిస్తాయని అని అన్నారు ఈ కార్యక్రమంలో పందుల సత్యం గౌడ్. లింగోజి కిరణ్ డాన్ బోస్కో జూనియర్ కాలేజ్ ప్రిన్సిపల్ వెల్సన్ అలాగే ఆర్గనైజర్స్ శ్రీకాంత్ పేర్ల గణేష సోమరాజు బెల్లంకొండ వినయ్ రమేష్ రాజు రామ్ శివ తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచుల ఫోరం ఎన్నిక



**బొమ్మలరామారం, మేజర్ న్యూస్ :** బొమ్మలరామారం మండల సర్పంచుల ఫోరం అధ్యక్షునిగా చౌదర్ పల్లి గ్రామ సర్పంచ్ కూర వెంకటేష్ ముదిరాజ్ సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా ధీరావత్ బెబి రమేష్ నాయక్, ప్రధాన కార్యదర్శి పెద్దిరెడ్డి మల్లారెడ్డి, కోశాధికారి బుడుమ వెంకటేష్, ప్రచార కార్యదర్శి ఇస్లావత్ కృష్ణ సహాయ కార్యదర్శిగా నోముల రాంరెడ్డిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ ఎన్నికను బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు వెంకటేష్ గౌడ్, మాజీ ఎంపీపీ సుధీర్ రెడ్డి,సింగిల్ విండో చైర్మన్ బాల నంసింహ,ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కమిటీని సన్మానించారు.

## మాజీ సర్పంచుల ముందస్తు అరెస్ట్



**హుజూర్ నగర్ రూరల్, మేజర్ న్యూస్:** పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ చలో అసెంబ్లీ కార్యక్రమానికి హైదరాబాద్ వెళుతున్న మండలంలోని మాజీ సర్పంచ్ లను, సర్పంచులను సోమవారం స్థానిక పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో గ్రామాలలో తమ సొంత ఖర్చులతో వివిధ అభివృద్ధి పనులను చేయడం జరిగిందన్నారు. ఆ పనులకు సంబంధించిన పెండింగ్ బిల్లులను రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. అరెస్ట్ అయిన వారిలో మాజీ సర్పంచులు గుజ్జుల సుజాత అంజిరెడ్డి, కీతా జయమ్మ ధనమూర్తి, షేక్ అలీ, అద్దంకి సైదేశ్వర రావులు ఉన్నారు.

## రమేష్ కుటుంబానికి అండగా విద్యాశాఖ



**హుజూర్ నగర్ రూరల్, మేజర్ న్యూస్:** సిఆర్పి రమేష్ కుటుంబానికి జిల్లా విద్యాశాఖ తరఫున అండగా ఉంటామని జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ తెలిపారు. మండలంలోని లింగగిరి గ్రామానికి చెందిన సిఆర్పి రమేష్ గత రెండు నెలల క్రితం మృతి చెందడం జరిగింది. కాగా రమేష్ కుటుంబానికి అండగా ఉండేందుకు మండలంలో పనిచేయుచున్న ఉపాధ్యాయులు, ప్రైవేట్ స్కూల్స్ యాజమాన్యం వారు, జిల్లా స్థాయి సీఆర్పీలు, ఎంఆర్పి సిబ్బంది కలిసి రెండు లక్షల ఇరవై వేల రూపాయలను పోస్ట్ ఆఫీస్ నందు డిపాజిట్ చేయడం జరిగింది. డిపాజిట్ పుస్తకాన్ని చేతుల మీదుగా సోమవారం రమేష్ కుటుంబానికి అందజేయడం జరిగింది. కార్యక్రమంలో ఎంఈఓ సైదా నాయక్, కాంప్లెక్స్ హెచ్ ఎం లు బీరెల్లి శ్రీనివాస్ రెడ్డి, పెనుగొండ శ్రీనివాస్, వివిధ ఉపాధ్యాయసంఘాల నాయకులు, ప్రైవేట్ స్కూల్స్ యాజమాన్యం పాల్గొన్నారు.

## ఇందిరమ్మ చీరలు పంపిణీ



**అడవిదేవులపల్లి మేజర్ న్యూస్:** అడవిదేవులపల్లిగ్రామపంచాయతీలో మహిళలకు అడవిదేవులపల్లి గ్రామ సర్పంచ్ కూరాకుల చిన్నరామయ్య ఇందిరమ్మ చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో వార్డ్ నెంబర్లు పాల్గొన్నారు.

## పరిశుభ్రత వేగవంతం చేసిన సర్పంచ్ కొడాల..!

మర్రిగూడ, మేజర్ న్యూస్: రాజు పేట తండ నూతన సర్పంచిగా ఎన్నికైన కొడాల వెంకటరెడ్డి గ్రామ పంచాయతీ పరిధిలో సర్పంచిగా గెలిచినప్పటి నుండి పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించారు. కొన్ని సంవత్సరాలుగా పాతుకుపోయి ఉన్న కంపచెట్లను తొలగించారు. అభివృద్ధి పనుల కోసం వాడవాడనా ఆయన సమీక్షించారు.



# రాజేష్ మృతదేహానికి రీ పోస్టుమార్టం చేయాలి



**మునగాల, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో గత ఎనిమిది రోజులుగా జరుగుతున్న రిలే నిరాహార దీక్షలను ఎమ్మార్పీఎస్ రాష్ట్రఅధ్యక్షులు డాక్టర్ గోవిందు నరేష్ మాదిగ, సోమవారంసందర్శించి సంఘీభావం తెలిపారు. ఆయన మాట్లాడుతూ, కర్ల రాజేష్ లాకప్ డెత్ ఘటనలో ప్రధాన కారకుడు చిలుకూరు ఎస్సై సురేష్ రెడ్డినే అన్నారు. కోడారు రాజేష్ నుండి ఫిర్యాదు స్వీకరించింది, ఈ కేసును దర్యాప్తు చేసింది , కర్ల రాజేష్ ను చట్టవిరుద్ధంగా కస్టడీలోకి తీసుకున్నది, చట్ట విరుద్ధంగా చిత్రహింసలు పెట్టింది,అతనికి చనిపోయే పరిస్థితి తీసుకొచ్చింది చిలుకూరు ఎస్ఐ సురేష్ రెడ్డినే అన్నారు. ఈ కార్యక్రమంలో బచ్చలకూరి వెంకటేశ్వర్లు మాదిగ,ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి సూర్యాపేట జిల్లా ఇన్చార్జిబొడ సునీల్ మాదిగ, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎమ్మెస్ పి రాష్ట్రనాయకులు ఎర్ర వీరస్వామి మాదిగ, ఎంఎస్పి జిల్లా అధికార ప్రతినిధి ఏపూరి రాజు మాదిగ, ఎంఎస్పి రాష్ట్రనాయకులు యలమర్తి రాము మాదిగ, ఎం.ఎస్.పి.జిల్లాప్రధాన కార్యదర్శి కొత్తపల్లి అంజయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లాప్రధానకార్యదర్శి పాతకోట్ల నాగరాజు మాదిగ, ఎమ్మార్పీఎస్ మునగాల మండలం అధ్యక్షులు గుడిపాటి కనకయ్య మాదిగ,బరాకత్గూడెం గ్రామశాఖ అధ్యక్షులు గుడిపాటి పెద్ద కనకయ్య మాదిగ, ఆకుపాముల గ్రామశాఖఅధ్యక్షులు తాళ్లపాక వీరబాబు మాదిగ, ఎమ్మార్పీఎస్ నాయకులు ములుగురు వెంకటేశ్వర్లు మాదిగ ఎంఆర్పిఎస్ నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# మాజీ సర్పంచుల ముందస్తు అరెస్టు



**కోదాడ, మేజర్ న్యూస్ః** పాత సర్పంచుల పెండింగ్ బిల్లుల కోసం సోమవారం ప్రారంభమైన అసెంబ్లీ ముఖడికి కోదాడ మండలం నుండి బయలుదేరిన మాజీ సర్పంచ్లను గ్రామీణ పోలీసులు ముందస్తుగా అదుపులోకి తీసుకొని స్టేషన్ కు తరలించారు. ఈ సందరరేగా పలువురు మాజీ సర్పంచులు మాట్లాడుతూ గ్రామ పాలనకు వెన్నెముకలైన పాత సర్పంచులు చేసిన అభివృద్ధి పనుల బిల్లులు నేటికీ చెల్లించకపోవడం రాష్ట్ర ప్రభుత్వ దారుణ వైఫల్యానికి నిదర్శనం అని అన్నారు. కోట్ల రూపాయల విలువైన పెండింగ్ బిల్లులు ఉండగా, గ్రామాల్లో అప్పుల పాలైన సర్పంచులు ఆర్థిక సంక్షోభంలో కొట్టుమిట్టాడుతు అనేకమంది ఆత్మహత్య చేసుకున్న సంఘటనలు జరిగిన ప్రభుత్వం జాలి చూపకపోవడం బాధాకరమన్నారు .ఈ సమస్యపై ప్రభుత్వాన్ని హెచ్చరించేందుకు,ప్రజాస్వామ్య పద్ధతిలో బీఆర్ఎస్ పార్టీ మద్దతుతో సర్పంచుల సంఘం అసెంబ్లీ ముట్టడి చేపట్టగా, ఎక్కడికక్కడ మా పార్టీ నాయకులు, పాత సర్పంచులను ప్రివెంటివ్ అరెస్టులు చేసి పోలీస్ స్టేషన్లలో నిర్బంధించడం కాంగ్రెస్ ప్రభుత్వ నియంతృత్వ ధోరణిని చాటుతోంది అని విమర్శించారు.వెంటనే పాత సర్పంచుల పెండింగ్ బిల్లులన్నింటినీ విడుదల చేసి సర్పంచుల ఆత్మగౌరవాన్ని కాపాడాలి అని, ప్రభుత్వం స్పందించకపోతే ఈ పోరాటాన్ని రాష్ట్రవ్యాప్తంగా మరింత ఉధృతం చేస్తామని బీఆర్ఎస్ పార్టీ మాజీ సర్పంచులు హెచ్చరించారు. కార్యక్రమంలో మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు దొంగల లక్ష్మీనారాయణ,శెట్టి సురేష్ నాయుడు, పొట్టా విజయ కిరణ్,బెల్లంకొండ బ్రహ్మం, మండల మాజీ కో ఆప్షన్ షేక్ ఉద్ధండు,గుగులోతు మోహన్పాల్గొన్నారు.

## నూతన సర్పంచ్‌కు సన్మానం



**రామన్నపేట, మేజర్ న్యూస్:** యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం కుంకుడు పాముల గ్రామపంచాయతీ నూతన సర్పంచ్ గా ఎన్నికైన గొలుసుల సత్తయ్యను చిన్ననాటి స్నేహితులు పదవ తరగతి క్లాస్మేట్స్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు స్నేహితులు బొక్క మాధవరెడ్డి, రామోజు సత్తయ్య చారి, ఉప సర్పంచ్ నల్ల మధు, నాతి లింగయ్య పాల్గొన్నారు.

## ఆంగోత్ దోలి మృతి బాధాకరం



**దేవరకొండ, మేజర్ న్యూస్:** దేవరకొండ మండలం కర్నాటిపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని సిత్య ఆంగోత్ తండాకు చెందిన ఆంగోత్ దోలి మృతి బాధాకరం అని బిఆంఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, మాజీ దేవరకొండ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. సోమవారం ఆంగోత్ తండాలో దోలి మృత దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆమె కుటుంబ సభ్యులకు పరామర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ దోలి మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## నట్టల నివారణ మందులను సద్వినియోగం చేసుకోవాలి



**తుర్కపల్లి, మేజర్ న్యూస్:** నట్టల నివారణ మందులను గొర్ల కాపర్లు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ కర్రె మాధవి కరుణాకర్ గౌడ్ అన్నారు. సోమవారం తుర్కపల్లి మండలం వెంకటాపూర్ గ్రామంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గొర్రెలకు, మేకలకు ఉచిత నట్టల నివారణ మందుల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందరరేగా మండల పశువైద్యాధికారి డాక్టర్ రామచంద్రారెడ్డి మాట్లాడుతూ ఈ అవకాశాన్ని గొర్ల ,మేకల కాపరులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ సిబ్బంది శేఖర్, రైతులు గుంటి ఐలయ్య, కొడపాక రాములు, తదితరులు పాల్గొన్నారు.

## లెవీని సకాలంలో పూర్తి చేయని మిల్లులపై చర్యలు



**మునుగోడు,మేజర్ న్యూస్:** లెవీని సకాలంలో పూర్తి చేయని మిల్లులపై చర్యలు తీసుకునే అవకాశం ఉందని పౌర సరఫరాల శాఖ ఎన్ఫోర్స్మెంట్ డిటీ మాచన రఘునందన్ స్పష్టం చేశారు.సోమవారం ఆయన మండల కేంద్రంలోని రైస్ మిల్లులను తనిఖీ చేశారు.ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ లెవీని త్వరగా పూర్తి చేయడంలో అలసత్వం ప్రదర్శించే మిల్లులకు తాఖీదులు ఇవ్వడం జరుగుతుందని, నిబంధన లను ఖాతరు చేయని మిల్లుల చర్యలు తప్పవని హెచ్చరించారు. మిల్లర్ల ఇష్టారాజ్యంను ఉపేక్షించే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు.

## ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి



చింతపల్లి, మేజర్ న్యూస్ః మా లైఫ్ స్టార్ హాస్పిటల్ ఆధ్వర్యంలో చింతపల్లిలో మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందరరేగా ఆర్యవైశ్య సంఘం చింతపల్లి మండల అధ్యక్షుడు వందనపు ఆంజనేయులు మాట్లాడుతూ ప్రజలు ఇలాంటి శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ముచర్ల గిరి, బిజెపి నాయకులు శివర్ల. రమేష్, చింతపల్లి ఎస్సై ముత్యాల రామ్మూర్తి, మాల్ లైఫ్ స్టార్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ వినోద్ , డాక్టర్ .శ్రీనివాస్ ,మార్కెట్ ఇన్చార్జి వెంకటేష్, మా లైఫ్ స్టార్ హాస్పిటల్ సిబ్బంది ,ఆర్యవైశ్యనాయకులు, వివిధ పార్టీల నాయకులు, ఉన్నారు.

## నట్టల మందులు పంఏణీ



**తిరుమలగిరి, మేజర్ న్యూస్:** తిరుమలగిరి మండలం వెలిశాల గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామ సర్పంచ్ కుంభం మంజుల సతీష్ గౌడ్ గొర్రెల నట్టల మందుల పంపిణి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో మర్రి వీర రెడ్డి, డి ఆర్ నవీన్ కుమార్, గొర్రెల పెంపకం దారులు, పాల్గొన్నారు.

## యమపురికి స్వాగతం పలుకుతున్న రోడ్డు



**రామన్నపేట, మేజర్ న్యూస్:** యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం కేంద్రంలో భువనగిరి చిట్యాల రహదారి చాకరికుంట వద్ద రోడ్డుకు ఇరువైపులా మట్టి కొట్టుకుపోయి ప్రమాదం జరిగే అవకాశం ఉన్నది నిత్యం వేలాది వాహనాలు ఈ రోడ్డు నుండి రవాణా కొనసాగిస్తున్నాయి ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు ఈ మురికి కుంటలో ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నది. ఇది అంతా కూడా ఆర్ అండ్ బి అధికారులు నిర్లక్ష్యానికి నిదర్శనం. చోద్యం చూస్తున్నారు తప్ప పనులు చేయడం లేదు. ఇప్పటికైనా ఆర్ అండ్ బి అధికారులు బాధ్యతాయుతంగా చాకరికుంట వద్ద రోడ్డుకు ఇరువైపులా మట్టి ఏర్పాటు చేసి వాహనదారుల బాటసారుల ప్రాణాలు కాపాడాలని పలువురు కోరారు.

# పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తా

**మునగాల, మేజర్ న్యూస్:** ప్రతీ విద్యార్థికి పాఠశాల స్థాయిలో నాణ్యమైన విద్య అందాలన్న సంకల్పంతో ప్రాథమిక విద్యా బలోపేతానికి క ృషి చేస్తానని సర్పంచ్ కొలిశెట్టి రాంబాయమ్మ బుచ్చి పాపయ్య పేర్కొన్నారు.మండల పరిధిలో తాడ్వాయి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సందర్శించారు, పాఠశాల ఉపాధ్యాయులు సర్పంచ్ కొలిశెట్టి రాంబాయమ్మ బుచ్చి పాపయ్యలకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు, ఆమె మాట్లాడుతూ విద్యా వ్యవస్థను అన్నీ విధాలుగా అభివ ృద్ధి చేయడమే తన ముందుకున్న ప్రధాన లక్ష్యమని చెప్పారు. భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా కోదాడ ఎమ్మెల్యే యన్ ఉత్తమ్ పద్మావతి రెడ్డి సహకారంతో నియోజకవర్గ స్థాయి లో విద్యా ప్ర మాణాల మెరుగుకు ప్రత్యేక చర్యలు చేపడుతానని తెలిపారు. ప్రాథమిక విద్యపై ప్రత్యేక ద ృష్టి సారించేలా ఉపాధ్యాయులు క ృషి చేయాలని పిలుపునిచ్చారు. ఉపాధ్యాయులు ఎదు ర్కొంటున్న వివిధ సమస్యల పరిష్కరించడానికి ఎమ్మెల్యే యన్ ఉత్తమ్ పద్మావతి రెడ్డి ద ృష్టికి తీసుకెళ్తానని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొలిశెట్టి బుచ్చి పాపయ్య,ఉప సర్పంచ్ సైదులు,



మహిళా సంఘం అధ్యక్షురాలు జిల్లేపల్లి సైదమ్మ, పాఠశాల ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## నూతన పాలకవర్గానికి ఘన సన్మానం



**బీబీనగర్,మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని వయోవ ృద్ధుల సంక్షేమ సంఘం అధ్యక్షులు కాసుల సత్యనారాయణ గౌడ్ ఆధ్వర్యంలో సోమవారం నూతన పాలకవర్గాన్ని ఘనంగా సన్మానించారు. అనంతరం 10 వార్డు సభ్యులు సోమ శివకుమార్ వయో వ ృద్ధుల సంక్షేమ సంఘం లో ప్రతి శనివారం నిర్వహించే భగవద్గీత పారాయణం చేయబడుతుంది, ఇందుకుగాను ఆ పారాయణం లో అవసరమయ్యే సామగ్రి డోలు,తాలాలు సొంత నిధుల ద్వారా బహుకరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి గోలి నరేందర్ రెడ్డి,గ్రామ పంచాయతీ సర్పంచ్ పంజాల శ్రీనివాస్ గౌడ్,ఉప సర్పంచ్ గోలి నర్సింహా రెడ్డి,వార్డు సభ్యులు ఆకుల రాజ్యలక్ష్మి,రవి,కాసుల వరలక్ష్మిమహేష్ గౌడ్,పంజాల ప్రవీణ్ గౌడ్, పాశం కవితమహిపాల్, దేవరూప్పల ప ృద్విరాజ్,దొడ్డ యమున,మంగ అశోక్ కట్ట వినోద్ నెల్లుట్ల శ్రీశైలం, ఆకుల దివ్య సాయికుమార్,పిట్టల శ్యామల శ్రీనివాస్,బుర్రి సుదర్శన్,వయో వృద్ధుల సంక్షేమసంఘం సభ్యులు పాల్గొన్నారు.

## మునగాల యాదగిరి డాక్టరేట్ పొందడం హర్షణీయం



**మునుగోడు,మేజర్ న్యూస్:** జ్యోతిషంలో మునగాల యాదగిరి ఆచార్యులు డాక్టరేట్ పొందడం హర్షణీయం అని మునుగోడు పట్టణం మూడవ వార్డు సభ్య రాలు పందుల ప్రియాంక లింగస్వామి అన్నారు.మునుగోడు మండల కేంద్రానికి చెందిన పంచాంగ సిద్ధాంతి, జ్యోతిషులు మునగాల యాదగిరి ఆచార్యులుకుఈ నెల 14న మధురైలో జ్యోతిష యోగ శాస్త్ర విశ్వవిద్యాలయం ఫ్లోరిడా ద్వారా జ్యోతిష పరిశోధనలో డాక్టరేట్ పట్టా పొందిన సందరరేగా సోమవారం తన నివాసంలో శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నక్షత్ర నాడీ సిద్ధాంతం మీనా2 పద్ధతిలో జాతకంలో ప్రభుత్వ ఉద్యోగం రావడానికి ఎలాంటి గ్రహ స్థితి వలన పొందుతారనే విషయం పై ప్రో.డా.శరవన్ కుమార్ పర్యవేక్షణలో పరిశోధన చేశారని తెలిపారు. జ్యోతిష యోగ శాస్త్ర విశ్వవిద్యాలయం ఛాన్సలర్ ప్రో.డా.ఎన్ వి.ఆర్ రాజా, సి.ఇ.ఓ ప్రో.డా హైమావతి పలువురు జ్యోతిష శాస్త్ర పరిశోధకుల సమక్షంలో మునగాల యాదగిరి ఆచార్యులు డాక్టరేట్ పట్టా అందుకోవడం గర్వకారణం తెలిపారు.ఈ కార్యక్రమంలోనాగశేఖర్ ,రేవెల్లి సైదులు,పాముగుళ్ళ నవీన్ కుమార్ మునగాల సీతయ్య, పందుల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## సీసీఐ కేంద్రం ముందు పత్తి రైతుల ధర్నా



**చిట్యాల, మేజర్ న్యూస్:** పత్తి కొనుగోలు విషయంలో రైతుల ఇబ్బందులను ప్రభుత్వం పరిష్కరించాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ డిమాండ్ చేశారు.చిట్యాల మండల కేంద్రంలోని స్థానిక క ృష్ణాకాటన్ మిల్లు వద్ద సిసిఐ కొనుగోలు కేంద్రం ముందు రైతులు తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ధర్నా నిర్వహించారు.పత్తి కొనుగోలు చేసేందుకు స్లాట్ బుకింగ్ చేసిన రైతులు, సిసిఐ కొనుగోలు కేంద్రం వద్ద చెక్ చేస్తే తక్కువ క్వింటాళ్లు కంప్యూటర్ ఆన్ లైన్లో చూపటం రైతులకు ఆందోళనలు చేపట్టవలసి వచ్చిందన్నారు.ఈ సందర్భంగా నగేష్ మాట్లాడుతూ జిల్లాలో ఏ కొనుగోలు కేంద్రం వద్ద ఆన్ లైన్ బుకింగ్ లో తేడా లేనప్పుడు ఇక్కడ ఎందుకు అంత వ్యత్యాసం వస్తుందో చెక్ చేయాలని కోరారు.ఇప్పటికే పంట దిగుబడి రాక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పత్తి రైతులకు ప్రభుత్వ నిబంధనల వల్ల వాహనాల కిరాయిలు గుది బండలా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు.రైతుల ధర్నా కు మద్దతు తెలుపడంతో పాటు సిసిఐ కొనుగోలు కేంద్రాల మహబూబ్ నగర్ బ్రాంచ్ మేనేజర్ మున్నీ తో ఫోన్ ద్వారా మాట్లాడగా సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం, రైతు సంఘం నాయకులు ఐతరాజు నర్సింహా,పాముగుళ్ళ ధశరథ, ధర్మారెడ్డి,నీల యాదగిరి, మెట్టు దుర్గయ్య,గోసుకొండ రాములమ్మ,అరుణ, నర్సింహా, మల్లేశం పాల్గొన్నారు.

## అక్రమంగా మట్టి తరలిస్తున్న వ్యక్తులపై చర్యలు తీసుకోవాలి



**బీబీనగర్,మేజర్ న్యూస్:** మండలంలోని రాఘవాపురం గ్రామ పరిధిలో అక్రమంగా మట్టిని తవ్వి తరలిస్తున్న వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని సోమవారం గ్రీవెన్స్ డే లో భాగంగా గ్రామస్తులు జిల్లా కలెక్టర్ హనుమంతంావుకు వినతి పత్రం అందజేశారు. గ్రామ పరిధిలో సర్వేనెంబర్ 35,37,527, 538,554,555,563,570లో గోల్డెన్ ఫారెస్ట్ లో గల ప్రభుత్వ భూమిలో గ్రామానికి చెందిన అంబటి చంద్రయ్య,బుయ్య సంతోష్ గౌడ్,తోర్పునూరి రవితో పాటు మరికొందరు వ్యక్తులు దాదాపు నాలుగు సంవత్సరాల నుండి భారీ హిటాచిలతో అక్రమంగా మట్టి తవ్వి విక్రయిస్తున్నారని దాంతో పర్యావరణ కాలుష్యం ఏర్పడి ప్రజలకు అనేక ఇబ్బందులు కలిగిస్తున్నారని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేశారు.అర్ధరాత్రి సమయంలో మట్టితోవ్వకాలు జరుగుతున్నాయని పలుమార్లు అధికారులకు వినతిపత్రం అందజేసిన ఫలితం లేదని అన్నారు. మట్టి తవ్వకాలను యదేచ్ఛగా జరుపుతూ రూ.25 నుంచి 30 కోట్ల వరకు మట్టిని అక్రమంగా అమ్ముకుంటున్న అధికారులు మాత్రం పట్టింకోవడం లేదన్నారు. ఇప్పటికైనా అక్రమంగా మట్టిని తరలిస్తున్న వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరారు.

## నట్టల నివారణ మందులు పంపిణీ



నేరేడుచర్ల, మేజర్ న్యూస్ః నేరేడుచర్ల మండలం మేడారం గ్రామంలో పశు సంవర్ధక శాఖ వారి ఆధ్వర్యంలో మండల పశువైద్యాధికారి డాక్టర్ జె.నరేష్ పర్యవేక్షణలో గొర్రెలు,మేకలకు ఉచిత నట్టల నివారణ మందుల పంపిణీ చేశారు.ఈ కార్యక్రమాన్ని మేడారం గ్రామ సర్పంచ్ పారెపల్లి సత్యనారాయణ ప్రారంభించారు.నట్టల 1300 గొర్రెలకు,160 మేకలకు నట్టల నివారణ మందులను త్రాపించడం జరిగింది.అనంతరం గ్రామ సర్పంచ్ సత్యనారాయణ మాట్లాడుతూ ఉచిత సేవలను గొర్రెలు,మేకల పెంపకదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పారేపల్లి సత్యనారాయణ, మండల పశువైద్యాధికారి డాక్టర్ జె.నరేష్,కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కట్టా రామారావు,మేడారం యాదవ సంఘం అధ్యక్షులు నవీన్ యాదవ్,గోపాల మిత్ర సాయి కృష్ణ పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ రహిత గ్రామంగా తీర్చిదిద్దుతాం



**తిరుమలగిరి, మేజర్ న్యూస్:** తిరుమలగిరి మండలంలోని రాఘవపురం గ్రామపంచాయతీని ప్లాస్టిక్ రహిత గ్రామంగా తీర్చిదిద్దామని రాఘవాపురం గ్రామ సర్పంచ్ ధరావత్ చిరంజీవి అన్నారు. సోమవారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో మొదటి గ్రామ సభ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం లో మన ఊరు మన బాధ్యత కావున గ్రామ పరిశుభ్రంగా ఉంచి ప్లాస్టిక్ రహిత గ్రామంగా ఉంచాలని తీర్మానించారు. గ్రామంలో కొత్త పైపు లైను, సిసి రోడ్ల ఏర్పాటు, జేత్య తండాలో సీసీ రోడ్డు నిర్మాణం, ప్రతి ఇంట్లో ఇంకుడు గుంతల నిర్మాణం,కొత్త పైప్ లైన్ ఏర్పాటు,గ్రామంలోని విద్యార్థులను తల్లిదండ్రులు ప్రైవేట్ పాఠశాలకు పంపించకుండా మన ప్రభుత్వ పాఠశాలకే పంపించాలని తీర్మానం చేశారు. ఈతీర్మానాలను గ్రామ సభ ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ సమావేశంలో గ్రామ కార్యదర్శి సరిత, ఉప సర్పంచ్ మంజుల,వార్డ్ నెంబర్లు,తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ

రామన్నపేట, మేజర్ న్యూస్:



యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం బోగారం గ్రామంలో గ్రామ పంచాయతీ ఆవరణంలో గ్రామ నూతన సర్పంచ్ కూనూరు సాయికుమార్ గౌడ్ ఇందిరా మహిళా శక్తి చీరలను పంపిణీ చేశారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ త్వరలోనే మహిళా శక్తి భవన్ నిర్మాణం చేయిస్తానని మహిళలకు ఈ సందరరేగా మాట ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు గ్రామ ఉపసర్పంచ్ బైకాని ఉమా మహేష్, గ్రామపంచాయతీ వార్డ్ మెంబర్స్, గ్రామ మహిళా సంఘం అధ్యక్షురాలు, వి బి కే ,గ్రామమహిళలు పాల్గొన్నారు.

## నామినేటెడ్ పదవి వచ్చినా.. రాకపోయినా కాంగ్రెస్ పార్టీలోనే ఉంటా..

### నల్గొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి



**నలగొండ ప్రతినిధి,మేజర్ న్యూస్:** కాంగ్రెస్ పార్టీ ఆవిరావే దినోత్సవం సందరరేగా నిర్వహించిన యువ చైతన్య కార్యక్రమం విజయవంత%శీ% తో పార్టీ శ్రేణుల్లో మరింత జోష్ నింపిందని నల్గొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాజీ జెడ్పిటిసి గుమ్ముల మోహన్ రెడ్డి అన్నారు.సోమవారం నల్గొండలోని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్యాంపు కార్యాలయంలో నల్గొండ మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి,వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్ తో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ యువ చైతన్య కార్యక్రమం ప్రత్యర్థుల గుండెల్లో దడ పుట్టించిందన్నారు.పార్టీ శ్రేణులంతా నల్గొండ నియోజకవర్గం నుంచి స్వఛరేదంగా 3 వేల మందికి పైగా తరలివచ్చారన్నారు.తనకు ఎలాంటి పదవి వచ్చినా, రాకపోయినా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మానిటరింగ్ లో కాంగ్రెస్ పార్టీలో రెట్టింపు ఉత్సాహంతో పని చేస్తానని స్పష్టం చేశారు.యువ చైతన్య ర్యాలీతో కాంగ్రెస్ పార్టీలో ఉన్న అపోహలు తొలగిపోయాయని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకురావడానికి పార్టీలో కష్టపడి పని చేస్తున్నామన్నారు.పార్టీలో యువకులంతాచురుకుగా పనిచేస్తున్నారని చెప్పారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సారధ్యంలో నల్గొండ నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని తెలిపారు.

గ్రామపంచాయతీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ బీసీ అభ్యర్థులకు 60 శాతం సీట్లు కేటాయించిందని, పూర్తిస్థాయిలో బీసీలు గెలిచారని,కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు 70శాతం పైగా విజయం సాధించారని అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలు,మున్సిపాలిటీ ఎన్నికలలో ఇదే ఉత్సాహంతో పని చేస్తూ అత్యధిక స్థానాలలో అభ్యర్థులను గెలిపించుకుంటామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడం కోసం మంత్రి కోమటిరెడ్డి వెంకట్రెడ్డి నాయకత్వంలో చేపట్టే ప్రతి కార్యక్రమాన్ని విజయవంతంగా ముందుకు తీసుకుపోతామని అన్నారు.కాంగ్రెస్ పార్టీ ఏ కార్యక్రమం పిలుపు ఇచ్చిన ప్రతి ఒక్కరూ ఉత్సాహంతో పని చేస్తున్నారని తెలిపారు.తాను ఆర్టీసీ చైర్మన్ పదవి కోరుకున్నప్పటికీ ఇచ్చిన, ఇయ్యకపోయినా కాంగ్రెస్ పార్టీ బలోపేతమే లక్ష్యంగా ముందుకు పోతామని పేర్కొన్నారు.బిజెపి మాదిరిగా తాము మతతత్వ రాజకీయాలు చేయమని,పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో నల్లగొండ మార్కెట్ కమిటీ చైర్మన్ జూకురి రమేష్,నల్గొండ మాజీ జెడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య,డిసిసిబి మాజీ డైరెక్టర్ పాశం సంపత్ రెడ్డి,ఆర్టిఏ డైరెక్టర్ కూసుకుంట్ల రాజిరెడ్డి,యువజన కాంగ్రెస్ నాయకులు జహంగీర్ బాబా,మామిడి కార్తీక్ గాలి నాగరాజు,కంచర్ల ఆనంద్ రెడ్డి,కెవిఆర్ సతీష్,కొప్పు నవీన్, పిల్లి యాదగిరి,పెరిక మహేష్, రంజిత్,హర్షవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆశావర్కర్ల ముందస్తు అరెస్ట్




**తిరుమలగిరి, మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న సందర్భంగా వ్యాప్తంగా ఆశవర్కర్ల అసెంబ్లీ ముట్టడి నేపథ్యంలో మండలం లోని ఆశవర్కర్లను పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఆశవర్కర్ల జిల్లా అధ్యక్షురాలు గోపగాని విజయ మాట్లాడుతూ ఎలాంటి సమాచారం లేకుండా పోలీసులు మమ్ములను అరెస్ట్ చేయడం తగదని దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ఆశా వర్కర్ల వేతనాన్ని 18 వేలకు పెంచాలని కోరుతూ ,శాంతియుతంగా పోరాటం చేస్తున్న ఆశా వర్కర్లను పోలీసులు అక్రమ అరెస్టులు చేయడం అమానుషం అని అన్నారు. గతంలో ఆశ వర్కర్లకు 18 వేల జీతం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశామని, అందుకు రేవంత్ రెడ్డి వేతనాన్ని పెంచుతామని హామీ ఇచ్చి ఎన్నికల్లో గెలిచి, నేటి వరకు కూడా పెంచలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి తక్షణమే స్పందించి ఆశా వర్కర్లకు కనీస వేతనం 18 వేల రూపాయలు పెంచే విధంగా కృషి చేయాలని వారు కోరారు. శాంతియుతంగా నిరసనలు చేస్తున్నప్పటికి పోలీసులు అరెస్టు చేయడం బాధాకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్లు ఏకలక్ష్మి, చింతల శైలజ జంపాల స్వరూప, రజిత, విజయ, మాధవి, మహేశ్వరి, మార్క్ సావిత్రి,భద్ర, ఉమా, మంజుల శారద, మన్నెమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఫర్టిలైజర్ షాపులో దొరకని యూరియా యాప్‌లో దొరుకుతుందా..?

### బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు నిమ్మల నవీన్ రెడ్డి



**మిర్యాలగూడ, మేజర్ న్యూస్:** ప్రస్తుత రబీ సీజన్ లో రైతులకు అవసరమైన యూరియా అందించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలం అయ్యాయని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నిమ్మల నవీన్ రెడ్డి ఆరోపించారు. సోమవారం మిర్యాలగూడ డివిజన్ మాడ్గులపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో యూరియా కొరతతో రైతులు ఇబ్బంది పడుతుండగా ప్రభుత్వానికి ఎక్కడ చెడ్డ పేరు వస్తుందోననే భయంతో రేవంత్ రెడ్డి సర్కార్ ముందస్తు ప్రణాళికలో భాగంగా యాప్ ద్వారా మాత్రమే యూరియాఅమ్మకాలుచేయాలని మాయమాటలు చెబుతుందన్నారు. ఇది ముమ్మాటికి రైతులను తిరిగి దళారీల వద్దకు తీసుకువెళ్లే ప్రయత్నమేనని ఆయన ఆరోపించారు. ఫర్టిలైజర్ షాపులలో దొరకని యూరియా యాప్ లో ఎక్కడ దొరుకుతుందని ఆయన ప్రశ్నించారు. యాప్ లో యూరియా ను రిజిస్ట్రేషన్ చేసుకోవాలంటే తప్పనిసరి స్మార్ట్ ఫోన్ ఉండాలని ఎంతమంది రైతుల దగ్గర స్మార్ట్ ఫోన్లు ఉన్నాయో ప్రభుత్వమే సమాధానం చెప్పాలన్నారు.ప్రజా ప్రభుత్వంగ గొప్పలు చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి నిజంగా రాష్ట్ర ప్రజలు రైతులపై ప్రేమ ఉంటే డిసెంబర్ నెలలో నే రైతుబంధు డబ్బులు జమాచేయాలనే సోయి ఎందుకులేదన్నారు.ఎన్నికల సందరరేగా మేనిఫెస్టోలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన విధంగా రైతు భరోసా కింద రైతుల ఖాతాలలో ఎకరాకు పదిహేను వేల రూపాయలు జమ చేయాలని ఆయన డిమాండ్ చేశారు .ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికలలో కాంగ్రెస్‌పార్టీకి ప్రజలు కర్రుకాల్చి వాత పెట్టి దిమ్మదిరిగే తీర్పును ఇవ్వడంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎంపీటీసీ జడ్పిటిసి ఎన్నికలను నిర్వహించ కుండా వెనకడుగు వేస్తున్నారన్నారు . ప్రభుత్వంపై ప్రజలలో వ్యతిరేకత ఉన్నదనే వాస్తవాన్ని గ్రహించిన ప్రభుత్వ పెద్దలు ప్రాథమిక వ్యవసాయ సహకారసంఘం ఎన్నికలు నిర్వహించకుండా దొడ్డిదారిన సహకార సంఘం చైర్మన్ లను నామినేటెడ్ చేయాలని ఆలోచనకు రావడం కాంగ్రెస్ ప్రభుత్వం పైఉన్న ప్రజా వ్యతిరేకకు నిదర్శనం అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిజంగా తెలంగాణలో ప్రజాపాలన అందించినట్లయితే వెంటనే ఎంపీటీసీ జడ్పిటిసి, తో పాటు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు ఎన్నికలను నిర్వహించి తమ నిజాయితీని రుజువు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇస్కబాయి గూడెం గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ వల్లపుదాసు సంధ్య చంద్రశేఖర్ , వార్డు సభ్యుడు రాచూరి ప్రశాంత్ ఎలిజాల అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరం




**చౌటుప్పల్, మేజర్ న్యూస్:** పట్టణ కేంద్రంలోని కస్తూర్బ గాంధీ బాలికల పాఠశాలలో దివిస్ లాబోరేటరిస్ లిమిటెడ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచిత ఆరోగ్య వైద్య, కంటి పరీక్షలు నిర్వహించారు.ఈ శిబిరంలో సుమారు 270 మంది విద్యార్థిని, విద్యార్థులకు డాక్టర్ జయంత్, సౌజన్య పర్యవేక్షణలో వైద్య పరీక్షలు కంటి పరీక్షలు జరిపి మందులు కళ్లజోళ్ళు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుజాత, నిర్మల వైద్య సిబ్బంది దివిస్ ప్రతినిధులు ఎస్ సాయి కృష్ణ శివకృష్ణపాల్గొన్నారు.

## శివాలయంలో స్పటిక లింగానికి పూజలు

యాదగిరి కొండ, మేజర్ న్యూస్ః



యాదాద్రి కొండ పై అనుబంధ దేవాలయం శివాలయంలో పర్వత వర్దిని శ్రీ రామలింగేశ్వరుడుకి అర్చకులు రుద్రాభిషేకం, రుద్రహోమం ప్రత్యేక పూజలు చేశారు. పార్వతీ దేవిని కొలుస్తూ శివాలయం ప్రధాన అర్చకులు ఆధ్వర్యంలోని అర్చకులు కుంకుమార్చన జరిపారు. ఉదయం శివునికి అభిషేక పూజలు నిర్వహించారు. వివిధ రకాల పూలతో, బిల్వ పత్రాలతో ,ప్రత్యేకంగా అలంకరించి, స్వామి వారిని ఆరాధించారు. వేద మంత్రోచ్ఛారేణ చేత ప్రత్యేక మంగళ హారతులతో స్వామి వారిని కొలిచారు.స్వామి వారిని భక్తులకు దర్శింప చేశారు.

## పంచాయతీ కార్యాలయానికి ఉచిత ఫ్రీజర్ అందజేత




**తుంగతుర్తి, మేజర్ న్యూస్ః** అక్షర ఫౌండేషన్ ఆధ్వర్యంలో, ఎస్ కె ఆర్ కన్స్ట్రక్షన్స్ సూర్యాపేట వారి సౌజన్యంతో తుంగతుర్తి గ్రామ మరియు పరిసర ప్రాంత ప్రజలకు ఉచిత ఫ్రీజర్ ను తుంగతుర్తి గ్రామ పంచాయతీ కార్యాలయానికి బిజెపి రాష్ట్ర నాయకులు సంకినేని రవీందర్ రావు అందజేసినారు. ఈ సందరరేగా అతడు మాట్లాడుతూ మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి సామాజిక స్పృహ కలిగి ఉండాలని, పేద, మధ్య తరగతి ప్రజలకు ఆర్థిక భారం పడకూడదని అనే ఉద్దేశం తో ఫ్రీజర్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. వైకుంఠదామ యాత్ర వాహనం త్వరలో ఏర్పాటు చేస్తామని తెలిపారు. తుంగతుర్తి గ్రామ మరియు పరిసర ప్రాంత ప్రజలకు ఫ్రీజర్ల అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఇట్టి ఫ్రీజర్లను అందజేసినట్లు తెలిపారు. విద్య, వైద్యం, క్రీడలు, సాంస్కృతిక, సామాజిక సేవా రంగాల్లో విశేష సేవలు అందిస్తున్న అక్షర ఫౌండేషన్ ను అభినందించారు.ఈ కార్యక్రమంలో తుంగతుర్తి గ్రామ సర్పంచ్ మల్లెపాక సాయి బాబు, ఉప సర్పంచ్ యలగందుల శ్రీను, పంచాయతీ కార్యదర్శి మడిపెద్ది శ్రీనివాస్, బీజేపీ మండల అధ్యక్షులు నారాయణదాసు నాగరాజు, గ్రామ పంచాయతీ వార్డు సభ్యులుపాల్గొన్నారు.